***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 13 జూలై, 2018.

## త్రిపుర, పశ్చిమబెంగాల్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణకొరకు
## జూలై 24న ప్రదర్శనలకు వామపక్షాల పిలుపు

పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో జరుగుతున్న ప్రజాస్వామ్య ఖూనీని నిరసిస్తూ ఈ నెల 24న అఖిలభారత వామపక్షాల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని 5 వామపక్ష పార్టీలు (సిపిఐ(యం), సిపిఐ, సిపిఐ(యంఎల్) లిబరేషన్, ఆర్ఎస్‌పి, ఫార్వర్డ్‌బ్లాక్) పిలుపునిస్తున్నాయి.

తృణముల్ కాంగ్రెస్ పశ్చిమబెంగాల్‌లో, బిజెపి త్రిపురలో అధికారం చేపట్టిన నాటి నుండి యధేశ్చగా మానవ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయి. రాజకీయ స్వేచ్ఛ నిరాకరించబడుతున్నది. వామపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.

త్రిపురలో ఏర్పాటువాద సంస్థ ఐపిఎఫ్‌టితో జతకట్టిన బిజెపి ప్రభుత్వం వామపక్షాలను, ప్రజాసంఘాలను లక్ష్యంగా చేసుకొని ప్రణాళికా ప్రకారం దాడులు జరుపుతున్నది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుండి ఇప్పటికి నలుగురు కార్యకర్తలు హత్యకు గురయ్యారు. 100 మంది మహిళలతో సహా 1000 మంది కార్యకర్తలు గాయాలపాలయ్యారు. వామపక్షాలకు, ప్రజాసంఘాలకు చెందిన సుమారు 750 కార్యాలయాలపై దాడులు చేసి, తగలబెట్టడం లేదా ఆక్రమించుకోవడం చేశారు. వామపక్ష అభిమానులకు చెందిన 2100 ఇళ్ళను లూటీ చేశారు. ప్రజా సమస్యలపై వామపక్షాలు నిర్వహించిన కార్యక్రమాలపై సైతం దాడులకు తెగబడుతున్నారు. కార్మిక దినం 'మే'డే కార్యక్రమాలను కూడా అడ్డుకున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులను బెదిరించి రాజీనామాలు చేయిస్తున్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషనుకు వెళ్ళినవారిపై సైతం దాడులు చేస్తున్నారు.

బెంగాల్‌లో 2016 అసెంబ్లీ ఎన్నికల తరువాత వామపక్ష కార్యకర్తలపై తృణముల్ దాడులు మరింతగా పెరిగాయి. 2016 జూన్ తరువాత 31 మంది కార్యకర్తలు తృణముల్ గూండాల చేతుల్లో హత్యగావించబడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో భయానకరమైన వాతావరణాన్ని సృష్టించి వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన వారిని నామినేషన్‌లు కూడా వేయనీయకుండా దాడులు చేశారు. పోలింగ్ బూత్‌లు ఆక్రమించడం, రిగ్గింగ్‌కు పాల్పడడం, కౌంటింగ్ కేంద్రాల అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలకు తెగబడ్డారు. వామపక్ష కార్యకర్తలపైనేగాకుండా ప్రజలపైన తృణముల్ గూండాలు దాడులకు పాల్పడుతున్నారు. బలవంతంపు భూసేకరణకు వ్యతిరేకంగా భంగూర్‌లో జరిగిన ఆందోళనల్లో పోలీసు కాల్పులు మరియు తృణముల్ గూండాల చేతుల్లో ఆందోళన కారులు చంపబడ్డారు.

బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య ఖూనీ, హింసా రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ నెల 24న పార్లమెంటు ఎదుట మరియు దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలకు వామపక్షాలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా ఈ నెల 24న రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ప్రజలు, ప్రజాతంత్రవాదులకు వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ